ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం 122445

Telephone: 4343

ఎండ్రిన్
మరియు DDT, BHC, Copper Fungicide, Endrin, Malathion రకపు స్టాక్ నుండి లభించును. స్టాకిస్టులు కావలెను.
RAM MOHAN ENTERPRISES
వీరభద్రపురం, రాజమండ్రి. | ఏలూరు రోడ్, విజయవాడ-2. | స్టార్ నం. 11, కోఠి మైదాన్, హైదరాబాద్

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

నున్నటి క్షౌరము కోసం రెండుసార్లు పదును పెట్టిన
ZENITH SPECIAL BLADES
జిత్ బ్లేడ్లు వాడండి.
LFE Alpin. R. 25 Th.

సంపుటి 8 :: సంచిక 112 | విజయవాడ, అక్టోబర్ 23, 1967 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

పోర్ట్ సయ్యద్ వద్ద ఇజ్రాయెల్, ఈజిప్టు నౌకాబలాల సంఘర్షణ

టెల్ అవీవ్ రెండవ నౌకాదళానికి తీవ్రంగా నష్టం

యుద్ధ విరమణ ఉల్లంఘనపై సమితికి ఫిర్యాదు

కైరో అక్టోబర్ 22— పోర్ట్ సయ్యద్‌కు ఉత్తరంగా ఇజ్రాయెల్ యుద్ధనౌక ముంచివేయబడిన తర్వాత జరిగిన ఈజిప్టు ఇజ్రాయెల్ నౌకాదళాల సంఘర్షణలో ఇజ్రాయెల్ నౌకాదళంలో రెండవ యూనిట్‌కు తీవ్రనష్టం కల్గింది. ఈ సంఘర్షణపై ఇజ్రాయెల్ భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసింది.

ఇజ్రాయెల్ ఆక్రమణలో గల సినాయ్ కోస్తాను కాపాడుకుంటూ ఇజ్రాయెల్ యుద్ధ నౌకపై విస్తృత దాడి. నౌకా దళం పైనుండి జారవేశారు. ఉమ నౌక సహాయం కోరుతూ ఇజ్రాయెల్ మరిన్ని నౌకలు వచ్చాయి.

సమితి యుద్ధ విరమణ పర్యవేక్షకులకు ఈ సమాచారం తెలియజేయబడింది.

దాడి తిరిగి కొనసాగి సంఘర్షణ చెలరేగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.

ఈజిప్టు సైనిక కార్యాలయం, ఈజిప్టు సమీపంలో ఇజ్రాయెల్ నౌకలు ప్రవేశించాయని, అందువల్ల వాటిపై పోరాడుటకు దిగవలసి వచ్చినదని పేర్కొంటోంది. ఇజ్రాయెల్ నౌకను ముంచివేసి ఈజిప్టు సైనికులు తమ స్థావరాలకు భద్రంగా తిరిగి వచ్చారని ఈజిప్టు సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈజిప్టు తూర్పుదిశలో బోట్లు ఇజ్రాయెల్ యుద్ధ నౌకపై దాడిచేసి దానిని ముంచివేశాయి. 108 మైళ్ళ సూయెజ్ కాలువ ప్రాంతంలో ఈ నెల జరిగిన మొదటి యుద్ధ విరమణ ఉల్లంఘన ఇది.

ఈజిప్టియన్లు ముంచివేసిన రెండవ ఇజ్రాయెల్ నౌక మునుగుతూనే దాని సిబ్బంది లయబడికి వచ్చారు.

ఈ సంఘర్షణలో ఎంతమంది మరణించారు, గాయపడింది ఇంకా సవివరాలు తెలియరాలేదు. దీనిలో కనీసం 200 మంది నౌకాదళ సిబ్బంది ఉన్నట్లు సైనికులు పేర్కొంటున్నారు.

ఇదే ఇజ్రాయెల్ యుద్ధ నౌక అక్టోబర్ 11వ తేదీన రెండు ఈజిప్టు టార్పెడో బోట్లను ముంచివేసింది. తూర్పుగా ఈజిప్టు నుండి దాదాపు 23 మంది హెలికాప్టర్లు సహాయార్థం వచ్చినా ఇతర నౌకలవల్ల రక్షించబడినారు. సోవియట్ యూనియన్ సరఫరా చేసిన మిసైల్స్ ప్రయోగించి ఈ నౌకను ముంచివేయడం జరిగిందని తెలుస్తున్నది.

రెండు విషయాలు కాలంలోనే ఇజ్రాయెల్ యుద్ధనౌక మునిగిపోయిందని చెప్పబడుతున్నది.

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి సంప్రతింపులు

లండన్, అక్టోబరు 22— ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబ్బా ఇబన్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ బ్రౌన్‌తో ఎర్రసముద్రపరిస్థితిపై తరచు చర్చించారు.

వీరు ఇద్దరూ స్నేహ వాతావరణంలో ఈ విషయాలకు సంబంధించిన అన్ని అంశాలను ఉదహరించారని తెలుస్తున్నది. అబ్బా ఇబన్ ఇక్కడి నుండి న్యూయార్క్ వెడుతున్నారు.

భద్రతా సంఘానికి ఫిర్యాదు

న్యూయార్క్, అక్టోబర్ 22— తమ యుద్ధ నౌకను ఈజిప్టు నౌకాదళం నిర్బంధపోర్ట్ సయ్యద్ ప్రాంతంలో ముంచివేయడంపై ఇజ్రాయెల్ భద్రతా సంఘ అధ్యక్షునికి ఫిర్యాదు చేసింది. దీనితో ఈ సంఘటనపై భద్రతాసంఘ సమావేశాన్ని (మిగతా 3 వ పేజీలో)

లోకంతీరు

"అల్లరికోసం కట్టించిన కుళాయిల్ని కాంపిలు కాంపిలు ఆఁహూ మీరే తగలేస్తే ఎలా గాంధీ"

పంచదార పరిశ్రమ

దర్యాప్తుకు సంఘాన్ని నియమించాలని రాష్ట్ర మంత్రి శ్రీ వి. బి. రాజు సూచన

హైదరాబాద్, అక్టోబర్ 22— పంచదార పరిశ్రమను ఎదుర్కొంటున్న వివాదగ్రస్త సమస్యల పరిశీలనకు సంఘాన్ని నియమించాలని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు సూచించారు.

ఈ సంఘం పంచదార, బెల్లం, ఖండసారి పరిశ్రమల సంబంధించిన విషయాలను సమగ్రంగా పరిశీలించాలని ఆయన సూచించారు.

ప్రస్తుత అరాజక పరిస్థితి తొలగించడానికి ఆ సంఘం సూచనలను చేయాలని ఆయన అన్నారు.

కుటీర పరిశ్రమగా భావించిన బెల్లం ఉత్పత్తి సంప్రదాయ పరిశ్రమవంటి భారీ పరిశ్రమ మనుగడకు ప్రమాదకరంగా పరిణమించడం విడ్డూరంగా వున్నదని ఆయన అన్నారు.

పంచదార, బెల్లం ఖండసారి పరిశ్రమలకు అదే ప్రాధాన్యతగా సహాయం చేయడం ప్రభుత్వం బైపరి అని ఆయన అన్నారు.

ఖండసారి పరిశ్రమ వల్ల అది కాలం మాత్రమే ఆదాయం వస్తున్నదని. అందువల్ల దానిని రద్దుచేయాలని సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు సూచించారు.

ఖండసారి పరిశ్రమ లాభదాయకంగా లేనందువల్ల దానిని వారిగా పరిశ్రమకు బదులు ఎయాలని ఆయన అన్నారు.

ఖండసారి పరిశ్రమ ఇప్పటి లేదాడల సమావేశానికి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు. ఎస్తుత పరిస్థితి ఖండసారి పరిశ్రమ తగినది కాదని ఆయన అన్నారు. పరిశ్రమ ఎదుర్కొన్న కార్మికులు, సాంకేతిక అడ్డంకులు ఇంకా లాభం పొందుతున్నదని ఆయన అన్నారు.

వేరొక వంక వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఖండసారి పరిశ్రమ ప్రముఖత్వాన్ని నిర్వహించవలసి వున్నదని అన్నారు.

పరిశ్రమకు, లాభకర మధ్య దానికిగల స్థానం కలదని ఆయన అన్నారు.

బెల్లం స్టాక్ ధర 1965లో 81 రూపాయలు వుండగా 1967 లో 227 రూపాయలకు పెరిగిందని ఈ పెరుగుదల చెప్పడానికి వీలులేనంత స్థాయిలో వుందని సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

ఎడెళ్ళుగా ధరలలో ఇంతటి తీవ్రమైన పెరుగుదల సైతులు ఒకే ఒక్కసారి చూశారని వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు.

పరిశ్రమ ఎదుర్కొన్న అభివృద్ధి చెందినప్పుడు మార్కెటు చిరకు ఉత్పత్తి కొనగలదని శ్రీ రాజు చెప్పారు. అయితే వ్యవసాయమే ఒక పరిశ్రమ అని ఆయన అన్నారు.

పాంప్లోనా సిఖ్కుల గురుద్వారాలు

చైనా అధికారులచే మూడింటి స్వాధీనం

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 22— పాంప్లోనా వున్న సిఖ్కుల దేవాలయాలు (గురుద్వారాలు) మూడింటిని బలవంతపు అనంతరం చైనా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఇక్కడకు సమాచారం అందినది.

ఈ ఏడాది ఆగస్టులో ఈ గురుద్వారాలను నిర్బంధం ఉపయోగించడం జరిగింది. ఈ గురుద్వారాల నుండి కత్తులు, గైరా పామ్ గ్రిప్ చైనా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ గురుద్వారాలలో రెండింటి అధికారులను దేశం నుండి బహిష్కరించారు.

ఈ మూడు గురుద్వారాల స్వాధీనంతో పాంప్లోనాలో అన్ని దేవాలయాలు చైనా అధికారుల స్వాధీనంలో వున్నట్టే.

పాంప్లోనాలో ఇండియా కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా చైనా అధికారులు స్వాధీనం చేసుకొన్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ సమాచారాన్ని ధృవీకరించడానికి తగిన సమాచారం లేదు.

చైనాలో రెండు సంవత్సరాలు నివసించిన తరువాత ఇటీవల ఏప్రిల్ కార్యాలయాన్ని మూసివేయడం జరిగింది. గత ఏడాది ఈ కార్యాలయం భవనం అంతటా రెడ్‌గార్డులు పోస్టరు అంటించారు. భవనం అవరణలో వున్న ఉద్యానవనాన్ని శ్మశానంగా మార్చివేశారు.

పైమాసకదేశం (ఎథారాధికారి) విప్లవార్థి అక్టోబర్ 21 వ తేదీన పైమాసకదేశపు అధ్యక్షుడు ప్రెసిడెంట్ కాలేజీని పంచిన్నింపబడు కోయించిన్నారు వార్త.

శ్రీ మురార్జీదేశాయ్ ఖట్మాండూ రాక

ఉప ప్రధానికి అపూర్వ స్వాగతం

ఖట్మాండూ అక్టోబర్ 22— ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ మూడు రోజులపాటు నేపాల్‌లో పర్యటించడానికి నేడు ఇక్కడికి వచ్చారు. శ్రీ దేశాయ్‌కి విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది

ఇంతవరకు ఏ కామన్‌వెల్త్ దేశం ఉప ప్రధానికి లభించనంతటి పెద్ద ఎత్తున అయన కు ఘన స్వాగతం లభించింది

స్థానిక పత్రికలు శ్రీ దేశాయ్ పర్యటనను ప్రముఖంగా ప్రకటించాయి.

అయన నేపాల్ పర్యటన ఇండో-నేపాల్ సంబంధాలలో ఒక మైలురాయి కంటేదని పత్రికలు వ్యాఖ్యానించాయి.

ఒక పత్రిక అయనను "ప్రఖ్యాత ప్రజాస్వామిక వాది ఇండియాలో ప్రముఖ కమ్యూనిస్టు వ్యతిరేకి" అని అభివర్ణించింది

ఉభయదేశాల మధ్య ఆర్థిక సంబంధాల అభివృద్ధికి శ్రీ దేశాయ్ యాత్ర తోడ్పడగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ దేశాయ్ ఇక్కడికి చేరిన వెంటనే ప్రవంత ప్రముఖులతో ఎత్తుకుని అలయానికి వెళ్ళి పూజలు జరిపారు.

శ్రీ మురార్జీదేశాయ్ నేపాల్ ప్రధానితో చర్చలు ప్రారంభించారు.

శ్రీ దేశాయ్ పశుపతినాథ్ దేవాలయాన్ని సందర్శించారు.

సింహళంలో భారీ వర్షాలు

పదిమంది మృతి

కొలంబో, అక్టోబర్ 22— కొలంబోలో గత మూడు రోజులుగా కుండపోతగా వర్షం పడుతున్నది. అప్పుడప్పుడు పెనుగాలులు కూడా వీస్తున్నవి.

947 మంది ఇంత భారీవర్షం ఎన్నడూ కురవలేదని అనుకుంటున్నారు. ఈ గాలి వాన వలితంగా కొన్నివేలమంది నిర్వాసితులైనారు. కనీసం పదిమంది తప్పిపోవడమో మరణించడమో జరిగినదని భయపడుతున్నారు.

రాజసాన్‌లో నలుగురు పార్లమెంటరీ కార్యదర్శుల ప్రమాణస్వీకారం

జైపూర్, అక్టోబర్ 22— రాజస్థాన్‌లో నలుగురు పార్లమెంటరీ కార్యదర్శులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

రసాయనిక ఎరువుల అధికోత్పత్తికి కృషి

ప్రభుత్వరంగంలోని రెండు ఫ్యాక్టరీలలో నవంబర్, డిసెంబర్‌లలో ఉత్పత్తిప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22— ఉత్తర వదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో వున్న రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలో నవంబర్‌లోను, అస్సాంలోని నామ్‌రూప్‌లో వున్న రసాయనిక ఎరువులఫ్యాక్టరీలో డిసెంబర్‌లోను ఉత్పత్తి ప్రారంభమవుతుందని వే దిక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఈ రెండు రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు ప్రభుత్వ రంగంలో వున్నాయి.

గోరఖ్‌పూర్‌లోని ఫాక్టరీ సాలీనా 80 వేల టన్నుల నైట్రోజన్‌ను, నామ్‌రూప్‌లోని ఫ్యాక్టరీ 45 వేల టన్నుల నైట్రోజన్‌ను ఉత్పత్తి చేస్తాయి.

ప్రయివేట్ రంగంలోని మరి రెండు రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలలో నవంబర్‌లో ఒకదానిలోను, డిసెంబర్‌లో ఒకదానిలోను ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఈ నాలుగు ఫ్యాక్టరీలు కలిసి మొత్తం 2 13 000 టన్నుల నైట్రోజనస్ రసాయనిక ఎరువులను ఉత్పత్తి చేస్తాయి.

గుజరాత్ రాష్ట్ర రసాయనిక ఎరువుల (మిగతా 3 వ పేజీలో)

ఇటీవల ఒరిస్సాలో వచ్చిన తుఫాన్ ఫలితంగా మార్పుమాష్ గ్రామంలో కూలిపోయిన పూరిపాకలు

మార్కెట్‌లో స్వేచ్ఛగా చక్కెర

నవంబర్ 23వ తేదీ నుంచి విక్రయం

హైదరాబాద్, అక్టోబర్ 22— దేశంలో నవంబర్ 23 వ తేదీ నుంచి స్వేచ్ఛగా మార్కెట్‌లో పంచదార అమ్ముతారు. ఆంధ్ర వరకే లో కూడా అదే తేదీ నుంచి స్వేచ్ఛగా చక్కెరను మార్కెట్‌లో అమ్ముతారు.

దేశంలో ఉత్పత్తి అయిన చక్కెరలో 40 శాతం చక్కెరను మార్కెట్‌లో స్వేచ్ఛగా అమ్మడానికి మిగిలిన 60 శాతం ఎర్రయూనిసారంగా ఈ చక్కెరలను గైకొంటున్నారు.

మిశ్రమ ప్రభుత్వాలను ఎన్నుకొనడంలో తప్పిదం

ప్రజలు ఈ పాటికి గుర్తించివుంటారని కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ వివరణ

మద్రాసు రాష్ట్రంలో అరాజకం నెలకొనివున్నదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 22— ప్రజలు మిశ్రమ ప్రభుత్వాల పాలనను నవిమూశారని, పరస్పర విరుద్ధాభి ప్రాయాలు కలిగిన ప్రతిపక్షాల మిశ్రమాన్ని అధికారానికి ఎన్నుకొనడంలో చేసిన తప్పిదాన్ని ఇప్పటికే గుర్తించి వుంటారని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వివరించారు

నిన్న సాయంత్రం ఇక్కడ పైదాపేట నియోజకవర్గం కాంగ్రెసు కార్యకర్తల రాజకీయ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ ప్రస్తుతం చెల్లిస్తున్న ధరలు కర్నులకు తగినట్లు లేవని అన్నారు.

అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏడు మాసాలు అధికారంలో వుండడంవల్ల వారు చేసిన కృషిపై న్యాయమైన తీర్పు చెప్పడానికి ప్రజలకు అవకాశం లభించినదని శ్రీ కామరాజ్ అన్నారు.

ప్రజలు దీని నుంచి గుణపాఠాన్ని నేర్చుకొని కేంద్రాన్ని బలహీనపరిచి, మిశ్రమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చే పద్ధతులను తొలగ తగా కలిపెట్టి వుండాలని అయిన హెచ్చరించారు.

అలాంటి దురదృష్ట పరిస్థితి సంభవిస్తే ఎన్నికలు కూడా జరపని మిశ్రమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అవకాశం కలదని, అప్పుడు ప్రభుత్వంలో చేరి వచ్చిన మిశ్రమ పక్షాలు అధికారదుర్వినియోగం తప్ప ప్రజాసేవ చేయరని కామరాజ్ హెచ్చరించారు.

మితవాద పక్షాలు, కమ్యూనిస్టులు కాంగ్రెసేతర ప్రభుత్వాలుంటే అసంతృప్తి చెందనప్పటికీ వారి విమర్శవల్ల కాంగ్రెసు పార్టీని ఎటిష్టంచేసి, తిరిగి ఆ రాష్ట్రాలలో అది అధికారంలోకి రావడానికి తోడ్పడుతుందనివారు ఆ ప్రభుత్వాలను విమర్శించడంలేదని అయిన అన్నారు.

మద్రాసు రాష్ట్రంలో అరాజక స్థితి

మద్రాసు రాష్ట్రంలో శాంతి, భద్రతల స్థితి క్షీణిస్తున్నదని. పోలీసులు అరాజక పరిస్థితులపట్ల నిర్వహాయంగా చూస్తున్న సంఘటనలు తీవ్ర దృష్టికి వచ్చినట్లు కాంగ్రెసు అధ్యక్షుడు పేర్కొన్నారు.

అంతకుముందు మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రాష్ట్రంలో పెరిగిపోతున్న అరాజకత్వాన్ని గురించి వివరించారు.

మద్రాసు రాష్ట్రంలో ధాన్యం నందించే వారికి అధిక ధరలు చెల్లించాలని కాంగ్రెసు అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు.

కాము ప్రస్తుతం పేదలకిస్తున్న ధాన్యానికి చెల్లిస్తున్న ధరల విధానాన్ని సమీక్షించుకొనడానికి కేంద్ర ఆహారశాఖ మంత్రి చెప్పిన మాటలను "తప్పుగా అర్థంకింద" వదిలి శ్రీ కామరాజ్ డి. ఎం. కె. మంత్రులను కోరారు. రైతులకు అధికధరలు చెల్లించడం వల్ల కేంద్ర ఆహారమంత్రి వ్యతిరేకి అని కాను భావించడం లేదని అయిన అన్నారు.

కేంద్రం నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంట్ ధరలు అందుకు రాష్ట్రాలకు సరఫరా నిమిత్తం కేంద్రానికి అందజేసే ప్రతి రాష్ట్రానికి నిర్ణయించిన కోటాకు మాత్రమే ఆదరించడానికి అనువైనవని కాను భావిస్తున్నట్లు కాంగ్రెసు అధ్యక్షుడు పేర్కొన్నారు.

అధిక ఆవసరాలకు అనుగుణంగా రాష్ట్రాలలో ధరగా నిర్ణయించుకొనేటంలో అయారాష్ట్రాల స్వేచ్ఛను అరికట్టాలనే ఉద్దేశ్యంతో చేసినట్టేనని కాను భావించడం లేదని అయిన అన్నారు.

ప్రధానితో కాశ్మీర్ ముఖ్యమంత్రి చర్చ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22— కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నేడిక్కడ ప్రధానిని కలుసుకున్నారు.

శ్రీమతి గాంధీతో 45 నిముషాలపాటు జరిపిన సమావేశంలో ఆయన తమ రాష్ట్ర రాజకీయ, శాంతిభద్రతల పరిస్థితుల గురించి చర్చించారు.

ప్రస్తుతం ఇంగ్లండులో పర్యటిస్తున్న ఇందోనేసియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం కూడా నేటి ఉదయం ప్రధానిని కలుసుకున్నది.

కేరళలో ప్రముఖ దినపత్రికకు చెందిన వ్యానుకు నిప్పు

దుండగుల దౌష్ట్యం

కన్నూరు, అక్టోబర్ 22— ఉత్తర మలబారులో దాత్రపత్రికలు ఇంగ్లీషు తీసుకొని వెళుతున్న ప్రముఖ కేరళ దినపత్రిక మళయాళ మనోరమ అనేను వ్యానును కొందరు దుండగులు నేటి ఉదయం పూళోలో వద్ద తగులబెట్టారు.

వ్యానులో పూర్తిగా తగలబడిపోయింది. పత్రికలు ఇంగ్లీషు పూర్తిగా దగ్ధమైనవి

"జాతీయ విద్యా విధానం"పై సదస్సు

హైదరాబాద్‌లో నవంబర్ ఏడవ తేదీనుంచి నిర్వహణ

హైదరాబాద్, అక్టోబర్ 22— "జాతీయ విద్యా విధానం" అన్న అంశంపై ఉత్తర దక్షిణ మూడు రోజులపాటు నవంబర్ ఏడవ తేదీ నుంచి ఇక్కడ జరుగుతుంది. రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఈ సదస్సును విద్యాసంస్థల అధిపతులు నీల అలింగరాజ సమక్షంలో నిర్వహిస్తున్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి పత్రికా ప్రతినిధులు ఈ దర్శనలో పాల్గొంటారు.

వివిధ పరిశ్రమలలో సమ్మెల నివారణ

రాష్ట్రాల కార్మిక మంత్రులు కృషిచేయాలని కేంద్ర మంత్రి శ్రీ హాథి సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 22— సమ్మెలు జరగకుండా ప్రయత్నించాలని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ జైకిషన్‌లాల్ హాథి నేడు రాష్ట్ర మంత్రులకు సూచించారు.

కార్మిక సమస్యలపై కాపలాను తీసుకొచ్చినంత మాత్రాన సరిపోదని అయిన అన్నారు.

రాష్ట్రాల స్థాయిలో కాపలాల అమలుకు సంఘాలను నియమించాలని అయిన సూచించారు.

పారిశ్రామిక శాంతి, ఇతర విషయాలను రాష్ట్ర కార్మిక మంత్రులు సమీక్షిస్తుండాలని అయిన సూచించారు. కార్మికులతో అశాంతికి దారితీసే సమస్యలను తొలగించడానికి కృషి చేయాలని అన్నారు

పరిశ్రమ కార్మికుల వేతనాలను పెంచడం గురించి చర్చించేందుకు రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రులు త్వరలో ఢిల్లీలో హైదరాబాద్‌లో సమావేశం కావాలని నేడు నిర్ణయించడం జరిగింది

అక్టోబర్ 28 వ తేదీన స్థానిక సంస్థలు, ప్రజారోగ్యం ఉపసంఘం సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 22— స్థానిక స్వపరిపాలన సంస్థలు, ప్రజారోగ్యం ఉపసంఘం సమావేశం అక్టోబర్ 28 వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఆ పెండ్లి కమిటీ హాలులో జరుగుతుంది.

మునిసిపాలిటీల నిర్వహణ తీరుతెన్నులను గురించి, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఒకటక్కటా సంఘాన్ని నియమించడం గురించి సమావేశంలో పరిశీలనలు జరుగుతాయి.

దులీప్ ట్రోఫీ :

పశ్చిమ మండలంచే రెండు వికెటుకు 104 పరుగులు

పూనా అక్టోబరు 22— ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమి ఫైనల్‌లో నేడు రెండవ రోజున ఆట ముగిసే సరికి పశ్చిమ మండలం ఆట్ట రెండు వికెట్ల నష్టానికి 104 పరుగులు గడించింది

అంతకు ముందు ఉత్తర మండలం తన మొదటి ఇన్నింగ్స్‌లో 417 పరుగులు సాధించింది.

ఆదేశకు 68 పరుగులు చేశాడు. వర్డే కాయి 38 పరుగులు చేసి అవుటు కాలేదు.

1967 అక్టోబర్ 23 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ పంచమి
పంచమి రా॥ 12.11 మృగశిర: రా॥ 1.48
శేషవర్జ్యం: ఉ॥ 7.50 వరకు

• • •

1967 అక్టోబర్ 24 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ షష్ఠి
షష్ఠి రా॥ 12.43 ఆర్ద్ర: రా॥ 2.50
వర్జ్యం: ఉ॥ 10.31 నుంచి 12.12 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

సంయుక్త ప్రకటన

ఇండియా, అరబ్ రిపబ్లిక్‌ల సంయుక్త ప్రకటన పశ్చిమ ఆసియా పరిస్థితి అందోళనకరంగా వున్నటు పేర్కొంటున్నది. ఇందులో అతిశయోక్తి లేదు.

కడచిన జూన్‌లో జరిగిన యుద్ధం ఫలితంగా ఇజ్రాయెల్ అరబ్ భూ భాగాలను ఆక్రమించుకున్నది. ఈ ఆక్రమణ ఇంకా కొనసాగుతున్నది. దాన్ని ఇజ్రాయెల్ సుస్థిరం చేసుకుంటున్నది. దాని ఆక్రమణలో వున్న భూ భాగాలలోని అరబ్ ప్రజలు పెక్కు అగచాట్లు పడుతున్నారు. సూయజ్ కాల్వ మూసివేత కారణంగా ఈజిప్టు విశేషంగా నష్టపడుతున్నది. యుద్ధం ఫలితంగా దానితోపాటు సిరియా, జోర్డాన్‌లు కూడా నైతికంగా, ఆర్థికంగా బాగా దెబ్బతిన్నాయి. అన్నిటిని మించి ఇజ్రాయెల్ చేతిలో పరాజయం పొందిన పరాభవం అరబ్ రాజ్యాలలో రగులుకుంటున్నది.

ఈ కారణాలవల్ల పశ్చిమ ఆసియా కుతకుత లాడిపోతున్న అగ్ని పర్వతంవలె వున్నమాట నిజమే. ఇజ్రాయెల్ మరొక యుద్ధానికి అరబ్ రాజ్యాలు సన్నద్ధంగా లేకపోవచ్చు. అందుకు ఇప్పటిలో అవి సాహసించకపోవచ్చు. కాని, ప్రస్తుత పరిస్థితి కొనసాగితే, ఏనాటికైనా తిరిగి పశ్చిమ ఆసియాలో యుద్ధం అనివార్యంగా సంభవించక తప్పదు. అది ఇటీవలి సంక్షోభంకంటె పెద్దదానినే సృష్టించి ప్రపంచ శాంతికి సయితం భంగకరం కావచ్చు.

ఈ ప్రమాదాన్ని వారించడం ప్రపంచ రాజ్యాల కర్తవ్యం. ఇందుకు ఐక్యరాజ్య సమితి ద్వారా ప్రస్తుతం పెక్కు విధాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. పశ్చిమ ఆసియాలో ఉభయ పక్షాలకు గౌరవప్రదమైన పద్ధతిలో శాంతిని నెలకొల్పడం అ సరమని అగ్ర రాజ్యాలన్నీ వాంఛిస్తున్నాయి. ఇది హర్షించదగినదే కాని వాటి వాంఛ సఫలం కావడానికి పశ్చిమ ఆసియన్ రాజ్యాల వైఖరులలో కూడా మార్పు రావడం అవసరం.

ముఖ్యంగా అరబ్ రాజ్యాల వైఖరి మారనంతకాలం పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొనే అవకాశంలేదు. భారత ప్రధాని, అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ చేసిన సంయుక్త ప్రకటన పశ్చిమ ఆసియా సమస్యలో ప్రధానాంశం ఇజ్రాయెల్ నేలలు అరబ్ భూభాగాల నుంచి ఉపసంహరించుకొనడమేనని పేర్కొంటున్నది. ఇది ప్రధానాంశమే కాని, ఇంతే ప్రధానమైన అంశం ఇజ్రాయెల్ గుర్తింపుకు సంబంధించినది. దీని ప్రసక్తి సంయుక్త ప్రకటనలో లేదు.

ఇజ్రాయెల్ స్థాపన పాశ్చాత్య రాజ్యాల పన్నాగం ఫలితమని అరబ్ రాజ్యాలు భావిస్తున్నాయి. ఇది నిజమే కావచ్చుగాని, ఇంపైఏళ్ళుగా దాని ఉనికికూడా అంతే యథార్థం. ఆ మాటకు వస్తే పాకిస్తాన్ కూడా బ్రిటన్ సృష్టించిన రాజ్యమే అయినా, ఒకనొక అనివార్య సన్నివేశంలో ఇండియా పాకిస్తాన్ ఉనికిని గుర్తించకతప్పలేదు. దానితో సహజీవనానికి, దౌత్య సంబంధాలకు అంగీకరించక తప్పలేదు. అదే విధంగా అరబ్ రాజ్యాలు కూడా ఇజ్రాయెల్‌ను, పశ్చిమ ఆసియాలో దాని హక్కులను గుర్తించక గత్యంతరంలేని పరిస్థితి వున్నది.

అరబ్ రాజ్యాలు ఇజ్రాయెల్‌ను గుర్తించి దానితో సంధి చేసుకొనడానికి సిద్ధపడనంతవరకు అరబ్ భూ భాగాల నుంచి ఉపసంహరణకు దాన్ని ఒప్పించడం సుసాధ్యంకాదు. ప్రధాని ఇందిరా గాంధి పేర్కొన్నటు పరిష్కార ప్రయత్నాలు సమితిద్వారా జరిగినా, దాని వెలుపల జరిగినా ఈ ముఖ్యాంశాన్ని దృష్టిలో పెట్టుకునే జరగాలి.

పాడి పంటలు

అరటి తోటలకు అరిష్టాలు — నివారణ మార్గాలు

తిండికి తిండీ పుష్టికి పుష్టీ యిచ్చే వండలో అరటిపండు తర్వాతనే మరొక దానిని చెప్పుకోవాలి. అందులోను చౌకగా ముప్పూట అరవై అయిదురోజులు బతుకులో అరటిపండు లభిస్తుంది. అయితే మా తరం లాభపడిటిః "అప్పు వున్నాయి అల్లుడి నోట్లో శని" అన్నట్లుగా. మనదేశంలో దాదాపు రెండువందల హెక్టారులలో, యారవై వేయి లక్షల టన్నుల అరటిపండ్లు ప్రతి ఏటా పండించబడుతున్నప్పటికీ, ప్రతి ఒకరు ప్రతిరోజూ ఒక్క అరటిపండు మనాతినడానికి నోచుకోలేకపోతున్నాం. తలవరి సంవత్సరంలో భారతీయ పౌరుడు 17 గ్రాముల బరువుగల అరటిపండును మాత్రమే అరగింతగలుగుతున్నాడు. ఇక అరటిపండ్లు పండించలేని దేశాలవారు ముఖ్యంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్సు దేశస్థులు మనకంటే రెట్టింపు ఎక్కువ అరటిపండ్లను తలవరి సంవత్సరంలో తినగలుగుతున్నారట. మన అరటిపండ్లకు అందుకనే ఇతర దేశాలలో గిరాకీ ఎక్కువగావుంది.

ఇక ఆంధ్రప్రదేశ్‌లో పండించే కర్పూర వజ్రకేళి, అమృతపాణి, వామనకేళి, చక్కెరకేళి అనే రకాలు ఇతర రాష్ట్రాలకు పరిశీలంగా ఎగుమతి చేయబడుతున్నాయి. ముఖ్యంగా కృష్ణా గోదావరి డెల్టాలందు అరటితోటలు విస్తారంగా పెంచబడుతున్నాయి.

అరటితోటలకు అనేక అరిష్టాలువచ్చి, ఒక్కొక్కప్పుడు విపరీతమైన నష్టం సంభవించి వస్తోంది ఈ అరిష్టాలేమిటో, వాటినెలా అరికట్టాలో తెలుసుకుందాం.

పెరితల తెగులు

ఈ తెగులు తగిలినట్లు ఎలా చెప్పగలుగుతామంటే - ఆకుల మధ్య ఈనెవెంట, తొడిమవెంట అలాగే పక్క ఈనెలవెంట తడిమచారాలు వత్తగా వుండే దారులు తొలుదొల్తగా కావచ్చాయి. ఆ తర్వాత బయటపడిన ఆకులు గిడసబారిపోతాయి. వాటి పొడవు వెడల్పు రెండు తగ్గిపోతాయి. అవిప్పు (ఎక్కువైన వేడి)ద్వారా ఒక రకమైన వైరస్ ఒక చెట్టునుంచి మరొక అరటి చెట్టుకు అంటి పడుతుంది. ఆ వైరస్ మూలంగానే పెరితల తెగులు వస్తుంది. ఈ తెగులు తగిలిన అరటిచెట్టు ఆకులు ఎదగక కుదించుకపోయి మెత్తని తక్కువగా వుండిపోతాయి. మొక్క పెరగదు చివరన కుక్కమూతి గెల వేస్తుంది.

వివరణ: ఈ తెగులు తగిలిన అరటి చెట్టును నిర్దాక్షిణ్యంగా పీకివేసి, దానిని పూర్తిగా తగలబెట్టాలి. ఇక క్రొత్తగా అరటితోట వేసేవారు అరటి పీలకలను, ఈ తెగులారించని తోటనుంచే సమ్మకోవాలి.

వడ (పిలు తెగులు: ఈ తెగులునే "వనామా పిల్లు" అని అంటారు.

నేలలో వుండే ఒక రకమైన బూజుద్వారా ఈ తెగులు సంప్రాప్తిస్తుంది. ప్రత్యేకించి యిది కాండంలోకి దోవచేసుకుంటుంది. ఒకసారి ఈ తెగులు గమక అరటితోటలోకి ప్రవేశించిందంటే, యిక ఆ అరటితోటకు ఆశ వదులుకోవలసిందే. మహమ్మారిలా విరుచుకుపడి చక్కటివి మాడ్చేస్తుంది. బాగా ఎదుపులువేసి, విరుకటిని తోటలో నేపళంగా త్వరగా పెరిగివస్తాయి. అలాంటి తోటలంటేనే ఈ తెగులుకు మహాయిష్టమట! అయితే ఈ తెగులు మన తెలుగు దేశంలోనే కాక కేరళ, మద్రాసు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ అనాంరాష్ట్రాలలో అనేకాన్యాలమైన అరటిచెట్లను తన పొట్టను ఎక్కుకుంటున్నది.

అడుగునవున్న తొడిమముందు ఎగబడుకుంది. ఈ తెగులు తగిలిన చెట్టు అరోగ్యంగా వుండదు. తెగులుశాలిచినట్టుగానే కనపడుతుంది. అత్యాత మిగతా ఆకులు ఒకదానివెంట మరొకటి చెప్పకుండా పడిపోతాయి. వాటి తొడిమలందు ఎలాంటి జాడలుండవు. అందుచేత ఆకులు పడిపోయి వ్రేలాడిపడిపోయి చివరకు ఎండిపోతాయి. తెగులు విజృంభించినప్పుడు ఆ చెట్టు కాండం మధ్యలో విరిగిపోయినట్టుంటుంది. తత్ఫలితంగా చెట్టు చనిపోతుంది.

వివరణ: ఈ తెగులును తట్టుకొని బ్రతికే అరటి రకాలను పెంచుకోవడం. ఈ అరిష్టాన్ని అరికట్టే మరొక మార్గంలేదు. ఈ తెగులు ప్రబలించిన ప్రాంతాలలో అసలు అరటి తోటలను పెంచకుండా అయిదారు సంవత్సరాలు వుంచితే మంచిది. ఈ తెగులు తగిలిన చెట్టును పరికి తగలబెట్టాలి, కుదురు దుంపలనుకూడా తక్షణమే వెనువెంటనే తగిలబెట్టివెయ్యాలి. ఆ గుంతలలో మూడు వంతుల మట్టికి ఒకవంతు బొప్పిని మన్నంపేసి కలియ బెట్టాలి. అపుడా నేల శుద్ధిచేయబడి అందుండి తెల్లని బూజు బయలెల్లాలి. ఇతర తోటలకు ప్రాకదు. ఈ తెగులు తగిలని తోటలనుంచే కొత్తగా నాటుట కవసరమైన పీలకలను సేకరించుకోవాలి. ఈ తెగులు విజృంభించిన ప్రాంతాలలో పీడెడమిది సంవత్సరాలపాటు అసలు అరటితోటలు పెంచకుండా వుండాలి.

కొండపు కుళ్ళుడు తెగులు

ఇదికూడా మరికొన్ని రకాల బూజుల వలన అరటి మొక్కలకు సంక్రమిస్తుంది. ముఖ్యంగా అమృతపాణి, కర్పూర వజ్రకేళి పూవన్ రకాలకి తెగులు ఎక్కువగా వస్తుంది.

ఈ తెగులు తగిలిన అరటిచెట్టు మొవు, ఆకులు మొదట కుళ్ళిపోతాయి అందుమూలంగా ఇక క్రొత్త ఆకులు పుట్టవు. కాండంలో ఏర్పడిన క్రుళ్లు, మెల్లగా నేలలో నున్న దుంపకు ప్రాకి పోతుంది. ఆ తర్వాత అవరి చెట్టు పూవు తొడగలేదు.

వివరణ: తోటలందు పరిశుభ్రంగా వుండేట్టు చూడాలి నీరు నిలవ వుండకుండా వారిపోయే కలియ బెట్టాలి. అపుడా నేల శుద్ధిచేయబడి అందుండి తెల్లని బూజు బయలెల్లాలి ఇతర తోటలకు ప్రాకదు. ఈ తెగులు తగిలని తోటలనుంచే కొత్తగా నాటుట కవసరమైన పీలకలను సేకరించుకోవాలి. ఈ తెగులు విజృంభించిన ప్రాంతాలలో పీడెడమిది సంవత్సరాలపాటు అసలు అరటితోటలు పెంచకుండా వుండాలి.

చీడపురుగులు

అర్థనవరాత్రి అరటిచెట్లకు ఎక్కువగా హాని కలుగజేసే చీడపురుగులు తెలుపు. అయితే కాండం తొలిచే పురుగులు, ఎపిడు, ఆకు అనేవి కొంత వరకు నష్టం కలుగజేస్తున్నాయి. అలాగే అరటి పండ్లను చెడగొట్టే పురుగులున్నాయి: ఆకులకు రంధ్రాలు చేసే పురుగు లున్నాయి.

వివరణ: కాండం తొలిచే పురుగుల వివరణకుగాను, అరటిచెట్టు మొదట కర్పూరాన్ని నేలపై అల్డ్రిన్ లేదా ఎండ్రిన్ మందును చల్లాలి.

ఇక పండ్లకు నష్టం కలుగజేసే పురుగులను మట్టి బెట్టడానికిగాను పూతగుత్తి బయటపడి కాయ లేర్పడడం పూర్తికాగానే రెండుమూడు వారాలకొకసారి వాటిపై "అల్డ్రిన్" లేదా "ఎండ్రిన్" మందులు పిచికారీ చేయాలి. అయితే అరటిగెల

కమ్మటి అరటి పండ్లు, సంవత్సరంలో ముప్పూట అరవైఅయిదు రోజులూ దొరకకపోవు

ఎట్లు కూడాలి. తోటలో నీలకలపై దగ్గరగాకాక, ఎడమెడగా నాటాలి. అంతేకాకుండా కలుపు మొక్కలు లేకుండా ఎప్పటికప్పుడు కలుపుతీసి తోటను శుభ్రంగా వుంచాలి.

అడపా దడపా బోర్డో మిశ్రమం పిచికారీచేయుట మూలంగా ఈ తెగులు ఇతర మొక్కలకు వ్యాపించకుండా జాగ్రత్త పడుటకు వీలవుతుంది.

పండు కుళ్ళుడు తెగులు

తీరా పండించిన తర్వాత పండ్లు ఎక్కువగా కుళ్ళిపోయి ఎక్కువ నష్టం కలుగుతోంది అనేక రకాల బూజులవల్లనే పండ్లు కుళ్ళిపోవుట జరుగుతున్నది. అప్పటికలా 'అంధ్రాలో కోస్తా' అంబూజు వల్లనే ఎక్కువ నష్టం సంభవిస్తున్నది. ముఖ్యంగా అరటిగెలలను విలవచేసిన సమయంలో యీ తెగులు విజృంభిస్తుంది.

అరటిపండ్ల కొనలు మాడిపోయే తెగులు కూడా మరొక రకపు బూజువల్ల వస్తున్నది. ఇది చుట్ట చివరి మసి ఏర్పడినట్టుగా, అరటిపండు చివర నల్లగా కమిలి మాడిపోయినట్టుంటుంది.

వివరణ: గెలంమీద రాగి సంబంధమైన మందులను బోర్డో మిశ్రమంలాంటిని పిచికారీ చేయాల్సి వుంటుంది. గెలలు పరికిట్టుపుడు కొయ్యకు గాయాలు తగలకుండా చూడాలి. ఆ గాయాల ద్వారానే యీ బూజు ప్రవేశించి ప్రమాదం కలుగజేస్తుంది. రవాణాలో వారం రోజులపాటు నిలవయుండవలసిన పండ్లు మరు రోజు కుళ్ళిపోతాయి.

తోటలో కలుపు మొక్కలు లేకుండా, నీరు నిలవ యుండకుండా చూడాలి. మొక్కలను దగ్గర దగ్గరగా నాటుట వల్ల యీ తెగుళ్ళు రావడానికి అవకాశం వుంది. కొబలి ఎడమెడంగా కోయడానికి మూరు లేక నాలుగు వారాలు ముందుగా ఈ నివారణంధ్రమైన మందులు చల్లకూడదని గుర్తుంచుకోవాలి.

ఆకులకు రంధ్రాలు చేసే పురుగులు పండ్లను తొలిచే పురుగులు ఎక్కువగా వర్షాకాలంలో అంటే ఆగస్టు, సెప్టెంబరు నెలలో ఎక్కువగా విజృంభిస్తాయి. వీటి నివారణకుగాను 0.2 శాతం డి. డి. టి. మందును పిచికారి చేయవచ్చును.

"అరిష్టు" వైరస్ తెగులును ఒక మొక్కనుంచి మరొక మొక్కకు అందిస్తాయని చెప్పుకున్నాం. వీటిని నాశనం చేయడానికి "మలథియాన్"ను గాని, పుగాకు కషాయాన్నిగాని తరచు పిచికారి చేయాలి.

మొక్కు పురుగులకు (పీచిల్సు) సంబంధించిన క్రిములు నేలలో దుంపపైన కాండపు మొదలును పట్టినాశనం చేస్తాయి ఇవి ముఖ్యంగా ఎప్రిల్‌నుంది అక్టోబరు మాసంవరకు అతిముఖ్యంగా వుంటాయి. వీటి నాశనం చేయడానికి 0.15 శాతం డి. డి. టి లేక బి. హెచ్‌సి. మందులను పిచికారి చేయాలి.

అన్నిటికంటె అరటితోటలు పెంచే రైతులు గుర్తుంచుకోవలసిన పనుము లేమంటే:

అరటితోట కలుపుగుట్టా లేకుండా పరిశుభ్రంగా వుండేట్టు చూడాలి ఏదైనా తెగులు, లేదా చీడపురుగులు కనపడినట్లయితే ముందా తెగులు వాటివలన అరటిచెట్టును నరికివేసి, దుంపతో సహా దానిని తగులబెట్టాలి. ఎక్కువచెట్లు చనిపోతూ వుంటే లేదా తగులు తగిలినట్లు అనుమానం కలిగితే వెనువెంటనే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కార్యాలయానికి గాని లేదా తగిన సలహాలు పొందాలి. తగిన మందులు చల్లాలి.

ఒక తెగులు విపరీతంగా వ్యాపించి ఎక్కువగా నష్టం కలిగిస్తుంటే, ఆ ప్రాంతంలో అయిదారు సంవత్సరాలపాటు అరటితోటలు పెంచకుండా మరో పైరును వేయడం ఉత్తమం.

"రా రావు"

పెత్తందారు

"వాతవార్తలు"



సంకర జొన్నసుంచి అధికమైన పంట

సి. ఎస్. హెచ్.1 రకం సంకర జొన్న ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో నీటి పారుదలద్వారా వేసవిలో పండించుటకు అనువైనది. దీనివి గుజరాత్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ మైదాన రాష్ట్రాలలో కూడా బాగా పండుతాయి. ఈ సంకర జొన్న పంట 90 నుంచి 100 రోజులలో కోతకు వస్తుంది. సి. ఎస్. హెచ్.2 రకం సంకర జొన్న 115 నుంచి 120 రోజులలో కోతకు వస్తుంది. స్థానికంగా పండించుకొన్న రకములకంటే ఈ పంటకొన్న రకములు 60 నుంచి 80 శాతము ఎక్కువ పంట కిస్తాయి. అయితే పశువులకు ఆహారంగా వినియోగించే దంటకాండ మాత్రం 20 నుంచి 30 శాతం తగ్గింది. పైన పేర్కొనబడిన సి. ఎస్ హెచ్ 1, సి. ఎస్. హెచ్.2 సంకర రకములను పండించుటకు ముఖ్యమైన మాదనలు ఈ క్రింద నీయబడినవి.

"తగిన నేలను ఎన్నుకొనాలి"

నీరు నిలవయుటకు అనుకూలంగా వుండే సమప్రమైన నేలను ఎన్నుకోవాలి. తగినంత తేమను ఇముడ్చుకొనే జిగురునేల ఇసుకతో కూడిన జిగురునేల దీనికి అనువైన నేలలు. నీరు బాగా పరియు బంకమన్నుతో కూడిన జిగురు నేలలో కూడా ఎక్కువ పంటను పండించవచ్చు. నీటిమునుపు ఈ పంటకు పనికి రాదు. అ దుచేత పంటపంట నేలలను ఎన్నుకోరాదు

పరియైన రకం

సి.ఎస్ హెచ్.1 రకంతో అత్యధిక వ్యవధిలో కంకి తయారవుతుంది. దీనివి మొట్ట మొదట 1964 అక్టోబరులో రైతులకు పంపిణీ చేసి ఇది ఎక్కువ పంటనివ్వడమేగాక నేలమీది వాలిపోయిన స్వభావముగలదిగనుక సులభముగా కోతపనిచేయవచ్చును. ఈ తొలుపిడి పంట చిరరంగు గింజ కలిగి వుంటుంది. సి. ఎస్ హెచ్.2 రకం జొన్నను 1965 లో రైతులకు పరిచయపరచే కాలం ఒక మోస్తరు ఆలస్యంగా కోతకు వచ్చే అరిష్టంగా దీనివి వర్షపాతము బాగా వుండే ప్రాంతాలలో పండించవచ్చును. సి. ఎస్. హెచ్.1 రకం జొన్నను కొంచెము శ్రమముగా కోతకువచ్చే అరిష్టం వంటగాను, పనటలో వీటిపాడుదల సౌకర్యం వున్న ప్రాంతాలలోను పండించవచ్చును.

పంటకు తొలిన విత్తనములను ప్రతిసంవత్సరము కొత్తగా కొని పల్లాలి కాని అంతకుముందు కోసిన సంకరజొన్న పంట నుంచి పేరకించి చలకూడదు. ఈ విధంగా పల్లినట్లయితే సంకర విత్తనముల శక్తి తగ్గిపోతుంది.

విత్తనాలు బాగా మొలకెత్తుటకు నేలను కనీసం మూడు, నాలుగు సార్లయినా దున్నాలి. రెండు పర్యాయాలు గుంటకను తోలాలి. చివరబారి దున్నుటకు ముందు అయిదు టన్నుల పశువుల పెంటను బాగుగా చివికిన కంపోస్టును వేయాలి. దీనివి నేలలో కలియ దున్నిన పైన పడును తప్పకుండా తోలాలి. అటు తరువాత విత్తనాలను పల్లాలి. 45 సెంటీమీటర్ల దూరంలో వుండే పరుసలలో 6 సెంటీమీటర్ల లోతుకు మించకుండా విత్తనాలను నాటాలి. గింజకు మొలకెత్తగానే నేలను పరికించి మొలకెత్తినచోట తిరిగి విత్తనాలను నాటాలి. ఒక హెక్టారు భూమికి 10 నుంచి 12 కిలోగ్రాము సర్టిఫై చేయబడిన విత్తనములను వాడాలి. మొక్కకు, మొక్కకు మధ్య 10 నుంచి 15 సెంటీమీటరు దూరము వుండునట్లు ఒత్తుగా వుండే మొక్కలను తీసివేయాలి. విత్తనములను పల్లుటకు ముందు వాటిని శుద్ధిచేసి మరీ పల్లాలి.

విత్తనాలను పల్లుటకు ముందు పేంద్రియపు పెరుపులను తోడుగా ఈ క్రింది రసాయనిక పెరుపులను కూడా వాడాలి. వీటి పొడుదల వనక కలిగిన భూములకు హెక్టారుకు 100 కిలోగ్రాముల నత్రజనిని, 60 కిలోగ్రాముల భాస్వరమును, 30 కిలోగ్రాముల పొటాషుపెచ్చే ఎరువులు వేయాలి. వరదారము లో ఎండే పంటకు హెక్టారుకు 15 కిలోగ్రాము నత్రజని నిచ్చే ఎరువు మాత్రము సరిపోతుంది. విత్తనములను చల్లుటకు ముందు కావలసిన మేరకు పాస్ఫేటును పొటాషియం పల్చుటను విత్తనాలకు క్రింది 4 నుంచి 8 సెంటీమీటర్ల లోతులో వుండునట్లు వేయాలి. విత్తనాలను చల్లే సమయంలో కావలసిన నత్రజని ఎరువులో సగము అమోనియం పల్చుటు లేక యూరియా రూపములో వేయాలి. తక్కిన ఎరువులను విత్తనాలను చల్లిన 30 నుంచి 40 రోజుల తరువాత వేయాలి మొక్కలను సుమారు 8 సెంటీమీటర్ల దూరములో ఈ ఎరువులను వేసి కలియ దున్నాలి. అంతకు ముందు వేసిన సంకర జొన్న పంటకు ఎక్కువగా ఎరువులను వాడినా, బంగాళదుంప పంట తరువాత ఈ పంటను వేసినా ఈ పంటకు ఎరువులను తక్కువగా వాడవలసి వుంటుంది.

విత్తనములను చలినప్పుడు నేలలో తగినంత తేమ లేనప్పుడు నేలకు నీరు పెట్టి విత్తనములను చల్లాలి. జొన్న అకులు ఏ పిట్టములో మనాదిగాకు దానిని పెడుతూ వుండాలి. బాగా వర్షములు కురిసినప్పుడు అరిప్ పంటకు నీరు అవసరం వుండదు. వర్షములు లేనప్పుడు మాత్రం రెండు, మూడు పర్యాయములు నీరు పెట్టవలసి వుంటుంది. వీటి మూలమువలన పంటకు నష్టం కలుగుతుంది అందుచేత ముందుగు నీరు పోవుటకు తగిన ఏర్పాటుచేయాలి.

చీడలను అరికట్టడం

సంకర జొన్న పంటకు కాండపు ఈగ కాండమును తొలుచు పురుగు శత్రువులు కాండపు ఈగను అరికట్టుటకు హెప్టాడిక్

(మిగతా 4 వ పేజీలో)

అమెరికా వ్యవసాయరంగం

"భారత దేశంలో వ్యవసాయం ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాల కింద ఉన్నది. కాని, అమెరికాలో ఈ రంగంలో ఫెడరల్ (కేంద్ర) ప్రభుత్వం పెద్ద భూమిక నిర్వహిస్తుండడం నాకు ఆశ్చర్యకరంగా తోచింది" అని మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ పి. రామనాథన్ ఇటీవల ఫీడిక్స్ (అలీగొనలో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

"ఇప్పటికిప్పుడే ఇక్కడి సంగతులు తెలుసుకొంటున్నాను అరిజోనా (అమెరికా) రాష్ట్రంలో ప్రతి ఎకరానికి పద్దతికి, భారత దేశంలో ఈ పద పంపించే పద్దతికి తేడా ఉన్నది సమస్యలేవీ అరిజోనాలో ఎండించేటందుకాపాడుగు పింజ ప్రతి. మాగాణి భూమిలో పండిస్తారు భారత దేశంలో కూడా కొద్దిగా ఈ రకం పొడుగు పింజ ప్రతి ఇదివరకు పండిస్తారుగాని. ప్రధానంగా పొట్టి పింజ ప్రతి, మెట్ట వ్యవసాయంలో పండిస్తారు.

"అమెరికాలో కమతాలు చాలా పెద్దవి. వ్యవసాయ కూలీలు దొరకడ కష్టం దొరికినా ఖర్చుఎక్కువ అందుచేత వ్యవసాయానికి యంత్రాలను ఉపయోగించడం అనివార్యమైనవి.

"భారత దేశంలో కాదు. పొలాలు లేవు వ్యవసాయ కూలీలు సంఖ్య హెచ్చు కనుక కొడవలితోనే పనిముట్ల చేత చేయించుకుంటారు.

"అదేగాక, భారత దేశంలో కమతాలు చిన్నవి. అమెరికాలో పెద్దవి. అమెరికాలో వ్యవసాయమే జీవనాధారంగా గలవారు దేశ జనాభాలో సుల్పశాతం, భారత దేశంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.

"అమెరికాలో, ముఖ్యంగా నైఋతి ప్రాంతంలో భూములను వ్యవసాయం క్రిందకు తీసుకువచ్చింది అనతకాలం క్రితమే. కాగా, భారతదేశంలో అనాకాలంగా, 1000 సంవత్సరాలుగా భూములలో పండించబడుతున్నాయి" అని శ్రీ రామనాథన్ అన్నారు.

అమెరికాలో పిడుక్కీ విస్తారానికి ఒక మంత్రం ఇచ్చు రించే పద్దతి లేదని, ఆ యా సమస్యలను బట్టి వ్యవస్థాలు ఉంటున్నాయని. ఇది తనకు నచ్చిందని. శ్రీ రామనాథన్ అన్నారు.

"ఉదాహరణకు, రైతులకు అప్పుల అవసరాలే చూచినట్లయితే, అమెరికన్ రైతులకు ప్రభుత్వం ఋణం ఇచ్చే సౌకర్యాలున్నాయి. అనేక ప్రయోజనాలు ఎంతగా ఉన్నవి కాలపరంగా రైతులకు అప్పులిచ్చే ఏర్పాట్లు ఉన్నాయి

"అలాగే వ్యవసాయానికి కావాల్సిన యంత్రాలను వినియోగించు వచ్చు. లేదా మనుష్యులచేత చేయించుకోవచ్చు. పెట్టవ్యవసాయ చేసుకోవచ్చు. కూలీని చేసుకోవచ్చు

"ఇహపోతే వీటిలో కొన్ని పద్దతులను ముందు ముందు మేము కూడా అనుసరించవచ్చు నని తలుస్తూ" నన్నా రాయన.

శ్రీ రామనాథన్ గత జూలైలో ప్రపంచం న్యాయకాలాలు వ్యవసాయ అనక అభివృద్ధి శిక్షణ తరగతులలో పాల్గొనడానికి వాషింగ్టన్ వచ్చారు. సెప్టెంబరులో అరిజోనా ముగిసినవు. అనంతరం అమెరికా పర్యటించడం కాగా ఆహ్వానంపై ఆయన అమెరికా అంతా పర్యటించారు.

న్యూయార్కు రాష్ట్రం నియాగరా జలపాతం కాలిఫోర్నియా రాష్ట్రంలో, అయోవా, టెనెసీ ఎంతిటివీ, నెవాడా పిటిట్సు (అరిజోనా) దూరాలు.

లూటియోవా, టెనెసీ కూడా చూచి వాషింగ్టన్‌కు తిరిగి వస్తారు. లండన్ మీదుగా అక్టోబరు 27 నాటికి శ్రీ రామనాథన్ స్వదేశానికి తిరిగి వస్తారు.

ప్రపంచంలోని శిక్షణ తరగతులలో పాల్గొనడానికి ప్రధానంగా ఈ దేశం వచ్చారు. ఈ అదనపు పర్యటన వల్ల ఇక్కడి సంగతులు తెలిశాయి. చాల తెలుసుకొన్నాను. అయితే, నేను సాంకేతిక నిపుణుడ్ని కాను. ముందు ముందు ఈ తెలుసుకొన్నవి ఉపయోగపడుతుంది" అన్నా రాయన.

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన సందేహాలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజళ్ళ రామకృష్ణ ఈ సలహాలు పంపించారు.

ఎద్దులను కిమిరోగాది సోకితే, నక్షత్రాంతర్గతం వచ్చేట్టుగా గీరి ఉట "కీటారి" అనే మందును రోజూ రాస్తే తగ్గగలదు.

దూడలకు కడుపునొప్పి

దూడలకు కలిగే కడుపునొప్పి వాటికి సోడా ఉప్పు బొప్పు అల్లం రసం బొప్పు చింతపండు పులుసు బొప్పు కలిపి రోజు పెడుతూ వుంటే తగ్గగలదు.

గేదెకు పాలు తగ్గితే...

గేదెకు పాలు తగ్గి వారం చేరువరకు ఇంగవ తులం తెలిపండి గుప్పడు. కొబ్బరిపండి గుప్పడు మెంతులు పావుడ్డ కలిపి నానపెట్టి రోజు పెడుతూ వుంటే పాలు ఎక్కువవు

వాయుపట్టు వ్యాధి

కర్నూలు, కడప, అనంతపురం, నెల్లూరు జిల్లాలలో పశువులకు వాయుపట్టు అనే వ్యాధి బోకడంతో వారాని కొకసారి "వాతాంకుశం" అనేమందును బొప్పు దానితో కలిపి తినిపించాలి వ్యాధిరోకోకు వాటికి నాలుగు బొప్పులు వాతాంకుశమును రోజు త్రాగి వలి.

ఎదుకాడి పుండు

ఎద్దుకాడి పుండును రోజు రెండు పూటలో కలిగి పైన గంధపు పూసం వ్యాపులైనకలిపి రోజు రాస్తే తగ్గగలదు

కాలిగొరు

ఎద్దుకు కాలిగొరు పడి పుండు పడి బాధపడుతున్నపుడు లేదు వీటితో రోజు శుభ్రంగా కడుగుతూ "కార్బోలిక్" అనే మందును పూయాలి.

కుక్కలకు జబ్బు

కుక్కలకు జబ్బులు రాకుండా వారానికొకసారి "డయిజెస్టివ్ మిక్చరు" ను అరబొప్పు తాగించాలి.

ఈలతెగులు

గొర్రెలు మేకలు కొండ ప్రాంతంలో ఎక్కువగా చివ్వాయి. వాటికి ఈ తెగులు రాకుండా "అంతురపజీ" అనే మందును రెండుబొప్పులు తినిపించితే మరల సంవత్సరం వరకు ఈ వ్యాధి వాటికి బోకదు.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

మద్రాసు అక్టోబర్ 22— కడలూరుకు తూర్పున దాదాపు 960 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో తీవ్రమైన వాయుగుండం ఏర్పడినట్లు మీనంబాకం వాతావరణ పరిశోధన కేంద్రంవారు జారీ చేసిన ప్రత్యేక ప్రకటనలో తెలియజేశారు.

ఈ వాయుగుండం నేటి ఉదయం 8.30 గంటలకు తుపాను రూపం ధరించి మరింత తీవ్రమైనట్లు కూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇది మరింత ఉధృత రూపం ధరించి అతిశీఘ్ర కలవరి [illegible] పరిస్థితిని బట్టి వాయవ్యదిశగా పయనించవచ్చునని కూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

కన్యాకుమారి ప్రాంతంలో ఏర్పడిన వాయు గుండం నేటి ఉదయానికి వాయవ్యదిశగా ఇబహీనవదిశోయినట్లు దాని కక్ష్య లగ్గిరోయినట్లు కూడా ఈ కేంద్రం ప్రకటించింది.

దులీప్ ట్రోఫీ

ఫస్ట్ ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జోనుచే 7 వికెట్లకు 131

331 పరుగులకు సౌత్‌జోన ఆలౌట్

బెంగుళూరు అక్టోబర్ 22 సెంట్రల్‌జోన్ సౌత్‌జోన్ జట్ల మధ్య నేడిక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ రెండవ రోజున జట్ బి ఎదామనమయినికి సెంట్రల్ జోన్ మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 131 పరుగులు స్కోరు చేసింది.

నేడు ఆట ప్రారంభమైన ఆరు నిముషాల తరువాత సౌత్‌జోన్ జట్టు 331 పరుగులకు ఆలౌట్ అయింది.

దులీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ రేపుకూడా జరుగుతుంది.

స్కోరు వివరాలు:— సౌత్ జోన్ (మొదటి ఇన్నింగ్స్): 331 పరుగులు (సుందరేశన్ 53 రాజగోపాల్ 52, అప్పాస్ అలీబేగ్ 46, జయసింహ 47 సుబ్రమణ్యం 46, మిల్కాసింగ్ 3 అజీద్ అలీ 10, వెంకట్రాఘవన్ నాటౌట్ 18 గోవిందరాజ్ 20, ప్రసన్న 2 బి ఎస్ చంద్రశేఖర్ 0, ఎక్స్‌ట్రాలు: 9 మొత్తం 331 పరుగులకు ఆలౌట్.

వికెట్ల పతనం:— 1.107, 2.107, 3.201 4.201, 5.226 6 277 7.277 8.328 9.330

ఫ్యాక్టరీల నుంచి ప్రభుత్వం సేకరించే పంచదార ధర

రాష్ట్రపతిచే ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ అక్టోబర్ 21 — ఈ సంవత్సరం ఫ్యాక్టరీలనుంచి ప్రభుత్వం సేకరించే పంచదార ధరను నిర్ణయించడానికి ఒక పద్ధతిని అమలు జరిపే ఉద్దేశ్యంతో 1955 నిత్యావసర వస్తువుల చట్టాన్ని సవరించడానికి రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్స్ జారీచేశారు.

ఆర్డినెన్స్ ప్రకారం కేంద్రం పంచదార చెరకుకు నిర్ణయించిన కనీస ధర చెరకు నుంచి పంచదార తయారు చేయడానికి అయ్యే ఖర్చు, ఎత్తైన నుంకాలు, ఫ్యాక్టరీ యజమాని పెట్టిన పెట్టుబడికి న్యాయసమ్మతమైన లాభం మొదలైన వివరాలు నిష్పక్షపాతమైన దృష్టిలో పెట్టుకొని పంచదార ధర నిర్ణయించడం జరుగుతుంది.

కొత్త పంచదార విధానం ప్రకారం 1967-68 సంవత్సరంలో అమలు జరపవలసిన పాత కంట్రోలులను సడలించడం నుంచి అమలు జరుపుతారని తెలుస్తున్నది. ఈ సంవత్సరం ప్రభుత్వం ఫ్యాక్టరీలనుంచి ఉత్పత్తిలో 60 శాతం సేకరిస్తుంది. మిగతా 40 శాతాన్ని బోటీ మార్కెట్టులో ఫ్యాక్టరీలు ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చు.

ప్రభుత్వం రేషనింగ్ ప్రాంతాలలో పంచదార ఎంపికీ చేయడానికి కనీసం 13 లక్షల టన్నుల పంచదారను సేకరించవలసి ఉంటుంది.

మంత్రుల ప్రవర్తనపై విచారణకు విలుగా ఆర్డినెన్సు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జారీ

లక్నో, అక్టోబర్ 21— రాష్ట్ర మంత్రులు, ప్రైవేట్ మంత్రులు డిప్యూటీ మంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శి రాష్ట్ర శాసనసభ సభ్యులు మునిసిపాలిటీకి చెందిన నగర ప్రముఖ్ ఉపనగర ప్రముఖ్ జిలా పరిషత్ లేదా పట్టి మునిసిపల్ బోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వగైరాలలో ఒకప్పుడు వున్న లేదా ప్రస్తుతం వుంటున్న వ్యక్తుల ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలను గురించి విచారణ జరపడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తూ ఒక ఆర్డినెన్సును ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నేడు జారీ చేసింది

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్నత పదవులలో వున్న వ్యక్తుల పై ఆరోపణల విచారణ సంఘం అని పిలువబడే ఈ ఆర్డినెన్సుకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ చేసిన ప్రకటనకు అనుగుణంగా జారీ చేయడం జరిగింది.

భారతహాకీ జట్టుపై పాకిస్తాన్ గెలుపు

లండన్ అక్టోబర్ 21— ఇక్కడ జరుగుతున్న సీ ఓలింపిక్ హాకీ పోటీలో భారత జట్టును పాకిస్తాన్ 1.0 లేడుతో ఓడించింది.

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్త పరిస్థితి

అరబ్ రిపబ్లిక్, ఇండియాల ఆందోళన

కయిరో, అక్టోబర్ 21 — పశ్చిమ ఆసియాలో ప్రస్తుతంవున్న ఉద్రిక్తపరిస్థితిపై ప్రధాని ఇందిరాగాంధి ప్రసిడెంట్ నాసర్‌లు ఆందోళన వెలిబుచ్చారు.

ప్రధాని ఇందిరా గాంధి అరబ్ రిపబ్లిక్ పర్యటన ముగిసిన సందర్భంలో విడుదలైన సంయుక్త ప్రకటనలో ఈ సమస్యకు న్యాయమైన పరిష్కారం కనుగొనాలని, 1967 జూన్ తర్వాత అక్రమించుకున్న భూభాగాలనుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.

అరబ్ ప్రజలకు భారత ప్రభుత్వం, ప్రజల మద్దతును ప్రధాని ఇందిరా గాంధి పునరుద్ఘాటించారు

నాయకులిరువురూ అంతర్జాతీయ పరిస్థితి గురించి పరిశీలించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అలీసదిభావం వల్ల నాసర్, ఇందిరా గాంధిలు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో సంబంధాలు అభివృద్ధి చెందడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇండియా, అరబ్ రిపబ్లిక్ యుగోస్లావియాల మధ్య ఆర్థికసహకారాన్ని పెంపొందించు కొనాలని 1966 అక్టోబర్ దిల్లీలో జరిగిన సమావేశంలో గైకొన్న నిర్ణయం అమలులో గణనీయమైన పురోభివృద్ధి కావచ్చినదని కూడా వారు పేర్కొన్నారు

చక్కెర పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్లిష్ట స్థితి

మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

హైదరాబాద్ అక్టోబర్ 22— పరిశ్రమకు పెండింగులను ఉల్లంఘించే వారిపై జరిమానా ఉన్నకు బదు రూపాయల మాత్రమే ఉన్నందున పెల్లం తయారీకై చెరకు ఉత్పత్తి దారులు చెరకును అమ్ముతున్నారని ఆ పెల్లం కాపుసారాలయారికి లాభపడుతున్నదని మంత్రి శ్రీ వి. బి. రాజు ఇన్న ఇక్కడ చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిని కొనసాగిస్తే ప్రభుత్వ రంగంలోను సహకార రంగంలోను కలగబోయే చక్కెర ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితి ఎర్పడగలదని ప్రభుత్వం భావిస్తున్నది లేక పోతే పెల్లం ఉత్పత్తి దారులకువలె చెరకు ఫ్యాక్టరీలవారు ఎక్కువ డబ్బు చెల్లించి చెరకును కొనుక్కోవడానికి అనుమతించాల్సివస్తుంది.

గత రెండు సంవత్సరాలలో పెల్లంధర నిర్ధారణలు పెరిగిందని, పెల్లం సంబంధిత ఉత్పత్తి తగ్గిపోయిందని చెరకు పూర్తిగా తయారుకాకముందే పెల్లం తయారికి వారు తున్నారని శ్రీ వి.బి రాజు తెలిపారు.

1964 65 లో చెరకు సందించే ప్రాంతం 359 వేల ఎకరాలుండగా, 1966-67 లో ఇది 287 వేల ఎకరాలకు తగ్గింది. ఇదే సమయంలో సంబంధిత ఉత్పత్తి కూడా 14 లక్షల టన్నులకు నుంచి 8 లక్షల టన్నులకు తగ్గింది.

కేంద్ర ప్రభుత్వం క్రితం నెల ఇండియా చక్కెర రిజర్వేషన్ మీద, ధర మీద కంట్రోలులను పటిష్టపరచడానికి అంగీకరించింది. దేశంలో ఉత్పత్తి ఉన్నప్పుడు సంబంధిత చక్కెరలో 40 శాతం ప్రభుత్వానికి కంట్రోలు ధరకు విక్రయించి మిగతాది మార్కెట్‌లో అమ్ముకోవచ్చునని కేంద్ర ప్రభుత్వం సూచించింది పెల్లం రాష్ట్రం నేలో కాక కాపుసారా ఉత్పత్తికి మహారాష్ట్రకు గుజరాత్ అవకాశమున్నది.

గ్రామీణ, పట్టణప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక సంస్థ

ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ అక్టోబర్ 22— గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఒక జాతీయ సమితిని ఏర్పాటుచేయాలని కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ యోచిస్తున్నది.

కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు దిల్లీ ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌తో చర్చలో గృహనిర్మాణానికి ప్రయివేటు సంస్థలను ఆకర్షించే సమస్యపై చర్చలు జరిపారు

సంవత్సర ప్రణాళికలో కేటాయింపులు వంటి ప్రస్తుత ఆర్థిక వనరులు కాక జీవిత బీమా సంస్థ రిజర్వు బ్యాంకు వంటి కొత్త వనరులను గురించి ఇటీవల కొత్తగా ఏర్పాటైన ఆసియా అభివృద్ధి బ్యాంకు సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తున్నది.

స్వల్ప ఆదాయం కలవారికి గృహ నిర్మాణ పథకం క్రింద ఋణానికి నిర్ణయించిన గృహనిర్మాణ వ్యయాన్ని, స్థలం వ్యయంకాక 30 వేల రూపాయల నుంచి 35 వేల రూపాయలకు పెంచాలనికూడా ఒక ప్రతిపాదన వున్నది.

సవరణకు 3 వ తేదీనుంచి మద్రాసులో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రాల గృహ నిర్మాణశాఖ మంత్రుల సమావేశంలో ఈ ప్రతిపాదనలు చర్చకు వస్తాయి

కేంద్ర వర్క్స్ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

గృహ నిర్మాణం టౌన్ ప్లానింగ్ కింద గల పథకాలకు ఆర్థిక సహాయం చేసే విధానాన్ని కూడా ఈ సమావేశం పరిశీలిస్తుంది

అగ్నిగుండాల ప్రాజెక్టు

కేంద్రం చేపట్టవచ్చునని మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 21 — ఆంధ్రప్రదేశ్‌లో అగ్ని గుండాల వద్ద రాగిని వెలికి తీసే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టగలదని ఈ గనుల నుంచి ఏడాదికి దాదాపు పది వేల టన్నుల రాగి వెలికి తీయవచ్చునని గనులు, ఉక్కు శాఖ మంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఒకశాఖపై జింక్ ఫ్యాక్టరీ స్థాపించే ప్రతిపాదన

కొత్తగా ఏర్పాటయిన హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ తొలి ఎమ్మార్పీలాన్ని ప్రారంభిస్తూ వీశాఖపట్నం వద్ద జింక్‌ను తయారుచేసే ఫ్యాక్టరీ ప్రతిపాదనను త్వరితగతిన పరిశీలించే సంకల్పం కలదని ఆయన అన్నారు

బోలెండ్ సహకారంతో ఈ ప్రాజెక్టును అమలు జరపాలని యోచిస్తున్నట్టు ఎత్తాన ఎటణం రేపువటణం కాబట్టి దానిమ్మాణానికి ఇదే అనువుగా వుండగలదని ప్రభుత్వం భావించినట్టు మంత్రి చెప్పారు.

బీహార్ ప్రభుత్వంనుంచి మితవాదకమ్యూనిస్టులు వైదొలగనున్నారా?

పాట్నా, అక్టోబర్ 22 — సంఘంతో కలిసి రాష్ట్రప్రభుత్వంలో కొనసాగడం అసాధ్యమన్న తన వాదనను బీహారు రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు పార్టీ పునరుద్ఘాటించింది.

రాష్ట్రంలో అధికారంలో వున్న ఏడు పార్టీల యునైటెడ్ ఫ్రంట్‌లో మితవాద కమ్యూనిస్టు పార్టీకి కూడా భాగస్వామ్యం వున్నది

రాష్ట్రంలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టడానికి ఎడతెగ ప్రయత్నాలు చేస్తున్నవారి విషయంలో సుదృఢమైన వైఖరిని వహించడంలో ప్రభుత్వాలు ఎలమైన దృష్ట్యా, జన సంఘంతో కలిసి రాష్ట్రప్రభుత్వంలో తమ పార్టీ కొనసాగడం అసాధ్యమని మొన్న రాత్రితో ఇక్కడ ముగిసిన రెండు రోజుల సమావేశంలో రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

అయితే ప్రభుత్వం నుంచి ఎప్పుడు నిష్క్రమించనున్నదో కార్యవర్గం ఇంకా ప్రకటించలేదు.

జనసంఘం కేవలం కమ్యూనిస్టులనే కాకుండా అన్నిరాజకీయ పార్టీలతో విరోధం పెట్టుకుంటున్నదని మన జాతిసంప్రదాయాలకుకూడా విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని కార్యవర్గం అభిప్రాయపడింది.

33 అంశాల కార్యక్రమంపై సంతకాలు చేసినప్పుడు జనసంఘం విందు హృదయంతో వ్యవహరించలేదని, కొద్దివారాల కాలంలోనే రాష్ట్రంలో మతకలహాలను జనసంఘం రెచ్చగొట్టిందని ఆరోపించారు.

ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ పదవి

శ్రీ ఎఫ్. ఇ. బర్దర్ ఎన్నిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 22 — ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ పదవికి శ్రీ ఎఫ్ ఇ బర్దర్ శ్రీ ఎన్నికయ్యారు. ఆయన తన ప్రత్యర్థి శ్రీ కొమ్మా రామచంద్రరావును రెండు ఓట్ల శేషతో ఓడించారు

కౌన్సిలర్లు అందరూ సమావేశానికి హాజరయ్యారు. శ్రీ మోతే కృష్ణారావు అధ్యక్షత వహించారు.

బర్దర్‌కు 18 ఓట్లురాగా శ్రీ కొమ్మా రామచంద్రరావుకు 16 ఓట్లు మాత్రమే వచ్చాయి

రాష్ట్రాల వార్షిక ప్రణాళికకు ఆర్థిక వనరులు

ప్రణాళికాసంఘం రాష్ట్రాలతో చర్చలు జరపగలదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 — వచ్చే సంవత్సరం వార్షిక ప్రణాళికకు సంబంధించి రాష్ట్రాలకు గల ఆర్థిక వనరులను గురించి ప్రణాళికాసంఘం రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు ప్రారంభించవచ్చునని

ప్రణాళికసంఘం రాజస్థాన్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభం కానున్నాయి ప్రణాళికా సంఘం ఈ సంవత్సరానికి రూపొందించిన కొత్త ప్రణాళిక ప్రతులు దీనికు సందర్శించి ఈ చర్చలు జరుగనున్నాయి

ఇదివరకు వార్షిక ప్రణాళికను సవరించిన తరువాత ఒక న్యాయం సమావేశమయ్యేవి ఇప్పుడు ఇవి మూడు స్థాయిలలో జరుగనున్నాయి

ఎరువుల ఉత్పత్తి

(1 వ పేజీ తరువాయి)

ప్యాక్టరీలో పరీక్ష కాలంకంటె ముందుగానే ఈ ఏడాది జూలైలో ఉత్పత్తి ప్రారంభమైనది ఈ ఫ్యాక్టరీ సాలీనా ఉత్పత్తి శక్తి 96 వేల టన్నులు.

ప్రభుత్వ రంగంలో సింధ్రి నంగాల్, ట్రాంబే దుర్గాపూర్, నెవేలి అల్వాయి లలో వున్న రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు ఎయిడెడ్ రంగంలో వున్న ప్యాక్టరీ, వారణాసి గుజరాత్ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు కలసి మొత్తం 6,51,000 టన్నుల రసాయనిక ఎరువులను ఉత్పత్తి చేస్తాయి

1969-70 సంవత్సరంలో దుర్గాపూర్, కొచ్చిన్ కోవ అల్వాయి, బరోడా, గుజరాత్ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ప్రారంభమవుతుంది

ఈ అయిదు ఫ్యాక్టరీలు కలిసి మొత్తం 5 76 000 టన్నుల నత్రజనిపై ఎరువులు ఉత్పత్తి చేస్తాయి

1970-71 సంవత్సరంలో ప్రయివేట్ రంగంలో మద్రాసులోను కొచ్చిలోను రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు ప్రభుత్వ రంగంలోని రామగుండం, బరౌని ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభిస్తాయి వీటన్నింటి ఉత్పత్తి శక్తి 6 94,000 టన్నులు.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికల ప్రతిపాదన

పి. ఎస్. పి. విముఖత

కలకత్తా, అక్టోబరు 22— పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనకు ప్రజాసోషలిస్టుపార్టీ సుముఖంగా లేదు కాంగ్రెసుకో పొత్తు కలవడాన్ని కూడా పి ఎస్ పి వ్యతిరేకిస్తున్నది రాష్ట్రంలో ఏర్పడిన అస్థిరపరిస్థితిని తొలగించడానికి ఇట్టిచర్యలు సమర్థవిధానమైనవికావని పి. ఎస్. పి. స్పష్టం చేసింది.

పి. ఎస్ పి సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు చెయిర్మన్ శ్రీ హెచ్ వి కామత్ పి. ఎస్. పి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్‌లు విన్న ఈ విషయాన్ని పత్రికల వారికి తెలిపారు.

పోర్టు సయ్యద్ సంఘర్షణ

(1వ పేజీ తరువాయి)

ఏర్పాటుచేయవలసి ఇజ్రాయెల్ ప్రతినిధి కోరలేదు

ఈజిప్టు యుద్ధవిరమణ ఉల్లంఘనపై తమ ఆక్షేపణ ఎజ్రాన్ని భద్రతా సంఘ సభ్యులకు అందచేయవలసినదిగా అయన మా రం కోరారు

ఆరబ్ రాజ్యాలతో నేరుగా సంప్రతింపులు

జెరూసలేమ్, అక్టోబర్ 22— ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గాలిలీ ఒక ప్రకటనలో పశ్చిమాసియా సమితి ఎర్పడు ఆసియా దౌత్య ప్రతినిధి అరబ్ రాజ్యాలలో వేరుగా శాంతి సంప్రతింపులను ఏర్పాటు చేయకపోతే అయినకో ఇజ్రాయెల్ సహకరించబోదని తెలిపారు.

పశ్చిమ ఆసియా వివాదంలో సమితి మధ్యవర్తిత్వాన్ని తాము అంగీకరించమని, ముఖాముఖి సంప్రతింపులే ఈ సమస్యా పరిష్కారానికి మార్గమని తాము భావిస్తున్నామని అన్నారు

భద్రతా సంఘంలో తీర్మానం

న్యూయార్కు అక్టోబరు 22—పశ్చిమ ఆసియా వివాదంపై భద్రతా సంఘంలో చర్చకు కొత్త తీర్మానాన్ని రూపొందించడమైందని సమితి విధాన కార్యదర్శి ఉథాంట తెలిపారు.

భద్రతా సంఘం సభ్యులు ఈ తీర్మానంపై సమష్టిగా లేక వ్యక్తిగతంగా ఎటి విధానాన్ని అవలంబిస్తారో తమకు తెలియదని అన్నారు

హెరాల్డ్ టిలేతో సంప్రతింపులు

వీరూట్ అక్టోబర్ 22— ఈజిప్టులోని మాజీ రాయబారి హెరాల్డ్ టిలేతో కయిరోలో ప్రెసిడెంట్ నాసర్ విన్న సంప్రతించారు

ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరిక

సూయెజ్ కాల్వ ప్రాంతంలో ఈజిప్టుదాడి ప్రమాదం కలదని ఇజ్రాయెల్ రక్షణమంత్రి మోషెదయాన్ నేడు హెచ్చరించారు

ఈజిప్టు వైమానికదళం తిరిగి జూన్ యుద్ధానికి పూర్వంవున్న స్థితిలో మోటికి 80 వంతులవరకు పుంజుకున్నదనిచెప్పింది అయన తెలిపారు.

ఆదివారంగా యుద్ధంలో కోల్పోయిన టాంకులను తిరిగి ఈజిప్టు సేకరించి గలిగిందని అయన పేర్కొన్నారు.

అనుకున్నదానికంటె త్వరగా ఈజిప్టు ఆయుధాలను ఇతర ఎరికరాలను సేకరించగలిగిందని అయన అన్నారు

సూయెజ్ కాల్వ ప్రాంతంలో వేలాది సైనికులను, వందలాది టాంకులను యుద్ధరంగంలో దించగల శక్తి ఈజిప్టుకు వున్నదని అయన రైతుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు

యుద్ధంలో పరాజయం పిదప అరబ్ దేశాలలో ప్రభుత్వాధినేతలు మారగలరని, మరింత జాతీయ దృక్పథం ఎదిగి రాగలదని ఆశించామని అయితే ఈ ఆశ గానం పరిణయించి కాదని అయన అన్నారు

బెల్లం ఉత్పత్తిదారుల మహాసభ

హైదరాబాద్ అక్టోబర్ 22—ఆంధ్రప్రదేశ్ బెల్లం ఉత్పత్తిదారుల మహాసభ ఆనకాపల్లిలో 26వ తేదీన జరుగుతుందని విశాఖపట్నం జిల్లా ఫార్మర్స్ ఫోరం కార్యదర్శి శ్రీ బి అప్పారావు విన్న ప్రకటించారు ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ కృషీక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి దాలిరెడ్డి అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర వాణిజ్య ప్లానింగ్ శాఖమంత్రి శ్రీ కె వి నారాయణరెడ్డి మహాసభను ప్రారంభోత్సవం చేస్తారు.

ఇండియాలో రెండవ అణువిద్యుత్ కేంద్రం

1968లో ఉత్పత్తి ప్రారంభం

ఎదాకి అక్టోబర్ 22 — ఇండియా రెండవ అణు విద్యుత్ కేంద్రం కాబోయేది 1968 జనవరి 23వ తేదీ నుంచి ఉత్పత్తి ప్రారంభించగలదని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు చెప్పారు.

ఈ కేంద్రంలో ఉత్పత్తి అయిన విద్యుత్తును మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల మధ్య సమంగా పంపిణీ చేయడం జరుగుతుందని అయన అన్నారు.

శ్రీ చవాన్ పశ్చిమ మండలం సంఘం సమావేశానికి అధ్యక్షత వహించారు.

"లక్‌దళ్"

"భారతీయ క్రాంతిదళ్" పేరుమార్చ వచ్చునట

లక్నో, అక్టోబర్ 22 — మొన్నఇక్కడ ప్రారంభమైన భారతీయ క్రాంతిదళ్ సమావేశం పార్టీని యమావళి, పథకం ఎన్నిక మొదలగు విషయాలను గురించి అవసరమైన చర్చలు జరిగాయి.

ఈ సమావేశానికి హాజరైన నాయకులలో పెక్కుమంది భారతీయ క్రాంతిదళ్ పేరును లోక్‌దళ్ అని మార్చుచేయాలని అభిప్రాయం వెలిబుచ్చారు. బహుశా ఈ పేరు పెట్టవచ్చునని భావిస్తున్నారు.

యు. పి ముఖ్యమంత్రి చరణ్‌సింగ్ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ బిహార్ ముఖ్యమంత్రి ఎం. పి సిన్హా హుమయూన్ కబీర్ హరేకృష్ణ మహతాబ్, డి. కె కుంటె మొదలగు ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

హైదరాబాద్ సూపర్‌బజార్ ఉద్యోగుల "సమ్మె నోటీసు"

హైదరాబాద్, అక్టోబర్ 22— సూపర్ బజార్ ఉద్యోగుల యూనియన్‌వారు యాజమాన్య వర్గానికి సమ్మెనోటీసు యిచ్చారు.

కార్మికుల కోర్కెలను మంజూరు చేయడానికి యాజమాన్యం వర్గం నిరాకరించడంతో యూనియన్ ఈ సమ్మె నోటీసు యిచ్చింది

మానేజింగ్ డైరెక్టరు తాను వ్యక్తిగా కలుసుకొని కార్మికుల కోర్కెలను మంజూరు చేయవలసిన అవసరతను గురించి వివరించి చెప్పానని తానన పట్టుడు. యూనియన్ అధ్యక్షుడు అయిన శ్రీ టి అంజయ్య తెలిపారు.

సానుభూతితో ఉపాధ్యాయుల సమస్యల పరిశీలన

విజయవాడ సభలో ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 21—

విద్యా సంబంధమైన గ్రాంటులో పది శాతం కోత విధించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంఫలితంగా ఏర్పడిన పరిస్థితులను గురించి ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

దేశం ఆర్థిక ఇక్కట్లుండుట లోనగావలసి వచ్చినదని, అభివృద్ధిచెందుతున్న దేశాలన్నీ ఈ చిక్కులను ఎదుర్కొనవలసి వుంటుందని అన్నారు. అమెరికా, రష్యా దేశాలు ప్రపంచమంతా ఇటువంటి సమస్యలను ఎదుర్కొనుచున్నవని అయన అన్నారు.

విద్యా సంబంధమైన కొంత విషయం ప్రస్తావిస్తూ రాష్ట్రంలో 13 వేల మంది ఉపాధ్యాయులు నిరుద్యోగులు అవగలరనే విషయం ప్రభుత్వ దృష్టిలో కలదని, ఇంతవరకు పది శాతం కోత వర్తించని అమలుపరచలేదని, ఆ విషయం సానుభూతితో ఆలోచిస్తున్నామనిఅన్నారు ఉద్యోగవిరమణవయోపరిమితి 55 సంవత్సరములకు పొందిన 11 వేలమందికి ఈ కోత పరిలింగా ఉపాధిపోగలదని అయిన తెలియచేశారు

గుంటూరు, కృష్ణా, ఎలూరు తూర్పు గోదావరి జిల్లాలలో వేలకొలదే మంది ఉపాధ్యాయులు నిరుద్యోగులు వున్నారని వారికి ఉద్యోగాలు కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై కలదని అయిన వివరించారు,

బడిపిల్లల హాజరు

గ్రామీణ పాఠశాలలలో పిల్లలు పాఠశాలకు హాజరు సంఖ్య నానాటికి దిగజారుతోందని హాజరు ఎట్టి నమోదుచేసి విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయితే ఉపాధ్యాయులను తగ్గించే ప్రసక్తి వుండదని లేదా ఒకేల ఉపాధ్యాయులను విధిగా తగ్గించవలసి వస్తుందని అయిన అన్నారు

ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే పిల్లవాడికి ఎన్ని ఉపాధ్యాయులు పాఠం బోధించాలని అలా చేసినట్లయి ఏ కొద్ది మంది ఉపాధ్యాయులో ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోయినా కొలది కాలంలోనే వారికి ఉద్యోగాలు లభించే అవకాశాలు కలవని అయిన తెలియచేశారు.

గ్రామాలలోని ఉపాధ్యాయులు గౌరవం పెంపొందించుకోవాలని అది వారి పరిధిలో నుంచి రాగలదని అయిన అన్నారు.

హరిజన వసతి గృహాలు

కొందరాతులు దాటవారికల పురోభివృద్ధికి వసతి గృహాలు పాఠశాలలు ప్రత్యేకమే సక్రమంగా నిర్వహిస్తోందని అన్నారు

హరిజన విద్యార్థుల విద్యార్థుల వసతి గృహాలు పాఠశాలలు ప్రత్యేకమే సక్రమంగా నిర్వహిస్తోందని అన్నారు

బడిపిల్లల హాజరు

గ్రామీణ పాఠశాలలలో పిల్లలు పాఠశాలకు హాజరు సంఖ్య నానాటికి దిగజారుతోందని హాజరు ఎట్టి నమోదుచేసి విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయితే ఉపాధ్యాయులను తగ్గించే ప్రసక్తి వుండదని లేదా ఒకేల ఉపాధ్యాయులను విధిగా తగ్గించవలసి వస్తుందని అయిన అన్నారు

ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే పిల్లవాడికి ఎన్ని ఉపాధ్యాయులు పాఠం బోధించాలని అలా చేసినట్లయి ఏ కొద్ది మంది ఉపాధ్యాయులో ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోయినా కొలది కాలంలోనే వారికి ఉద్యోగాలు లభించే అవకాశాలు కలవని అయిన తెలియచేశారు.

గ్రామాలలోని ఉపాధ్యాయులు గౌరవం పెంపొందించుకోవాలని అది వారి పరిధిలో నుంచి రాగలదని అయిన అన్నారు.

ఉద్యోగ విరమణ

ఉద్యోగ విరమణ కాలపరిమితి విషయం ప్రస్తావించి అది ప్రభుత్వ దృష్టిలో కలదని సానుభూతితో పరిశీలించి ఆమోదయోగ్యమైన పద్ధతిని నిర్ణయించగలమని ముఖ్యమంత్రి తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవపరిషత్ గురించి, నిముకబడిన కులముల అభివృద్ధి ప్రాథమిక పాఠశాలలు మహాపరిషత్ నేటి సాయంత్రం ఇక్కడి రైల్వే ఇన్స్టిట్యూట్‌లో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరగనుంది

ఇవి ఇలా ఉండగా జనకాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో మంత్రులు సమర్పించిన రాజీనామాలను ఆమోదించాలని గట్టి అభిప్రాయం పొడసూపింది

భూమిశిస్తు రద్దుకు సంబంధించి పార్టీ కోర్కెలకు బలాన్ని చేకూర్చుకోడానికి ఎన్. ఎస్. పి. ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆ పార్టీ మంత్రులు చేసిన ప్రకటనలకు ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ తీవ్ర అభిప్రాయం తెలిపినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వంలో లేని పార్టీ సభ్యులు ప్రభుత్వ పథకాలను, విమర్శించడంలో కొంత అర్థం ఉండగలదేకాని ప్రభుత్వంలో సభ్యులుగా ఉన్న మంత్రులు దాని విధానాలను విమర్శించడంలో న్యాయంగాని, ధర్మంగాని లేదని ముఖ్యమంత్రి అన్నట్లు తెలుస్తున్నది

కాంగ్రెసేతర ప్రభుత్వం ఎదిరించడానికి సంయుక్త సోషలిస్టుపార్టీ చర్యలు తీసుకుంటె మెజారిటీ ఎస్ ఎస్ పి కాసన సభ్యులు అందుకు సు

అమెరికా సైనిక కార్యాలయంపద్ద దాదాపు 70 వేలమంది ప్రదర్శన

వియత్నాం యుద్ధంపట్ల నిరసన: ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

వాషింగ్టన్ అక్టోబర్ 22—

వాషింగ్టన్‌లోని సైనిక ప్రధాన కార్యాలయం ముందు వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు నిన్న ముమ్మరంగా జరిగాయి. 70 వేల మంది ఈ ప్రదర్శనలలో పాల్గొన్నారు

సైనిక ప్రధాన కార్యాలయాన్ని కాపలా కాచే పారాట్రూప్ సైనికులు, సైనిక పోలీసులు ప్రదర్శకులపై బాష్పవాయువును ప్రయోగించారు. రైఫిళ్ల మడమలతో వారిని చెదరగొట్టారు. ప్రదర్శకులు జాన్సన్‌ను శత్రువుగా వర్ణిస్తూ నినాదాలు చేశారు.

అమెరికా సైనిక ప్రధాన కార్యాలయం ముందు నిన్న వియత్నాం యుద్ధవ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి సైనికులు బాష్పవాయువును ప్రయోగించి రైఫిళ్ల మడమలతో వారి ప్రదర్శకులను చెదరగొట్టారు కొంతమంది ప్రదర్శకులు సైనిక కార్యాలయ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలోకి ప్రవేశించారు కొందరు ప్రదర్శకులు ఈ కార్యాలయం 76 వందల కిటికీలగుండా పీపాలను టిన్ డబ్బాలను లోపలికి విసరివేశారు.

